సర్వం.. త్రివర్ణమయం


ఖాజీపేటలో గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు


బి.మఠం పోలీస్ స్టేషన్‌లో జెండా వందనం చేస్తున్న ఎస్‌ఐ శివప్రసాద్

79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ ఎందరో యోధులు బ్రిటీష్ దుర్మార్గ పాలనను ఎదిరించి దేశానికి స్వాతంత్య్రాన్ని సాధించేలా పోరాడారని అన్నారు. త్యాగధనులు అందించిన స్వతంత్ర ఫలాలను పొందుతున్న మనం దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరం తోడ్పడాలన్నారు. ప్రతి ఒక్కరి స్వాతంత్య్ర సమర యోధుడిని స్మరించుకుని వారు చేసిన కృషిని గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని తెలియజేశారు. త్యాగమూర్తులు అందించిన స్వాతంత్య్రం అన్ని వర్గాలు పొందినప్పుడే వారి కల నెరవేరుతుందన్నారు. అనంతరం జాతీయ గీతం ఆలపించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాగా చిన్నారుల ప్రత్యేక దుస్తులలో మెరిశారు. – సాక్షి, నెట్‌వర్క్


ప్రొద్దుటూరు కల్చరల్ : ఎస్‌ఆర్‌ఐటీ కళాశాలలో జెండా వందనం చేస్తున్న అధ్యాపక బృందం


మైదుకూరు : దయాంఖాన్‌పల్లె పాఠశాలలో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు


ప్రొద్దుటూరు: ఎస్‌సీఎన్‌ఆర్ డిగ్రీ కాలేజీలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్


ప్రొద్దుటూరు కల్చరల్: అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో జెండా వందనం చేస్తున్న మాజీ సైనికులు


ప్రొద్దుటూరు కల్చరల్: పూజా స్కూల్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విశ్రాంత జడ్జి నాగేశ్వరరావు


పోరుమామిళ్ల: వైష్ణవి పాఠశాలలో విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు


రాజుపాలెం: జెండాకు గౌరవ వందనం చేస్తున్న మండల ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి


ప్రొద్దుటూరు: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు


దువ్వూరు: ఎంపీడీఓ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, అధికారులు


పోరుమామిళ్ల : రామకృష్ణారెడ్డిని సత్కరిస్తున్న నాగార్జునరెడ్డి, మార్కారెడ్డి


కలసపాడు : ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా వందనం చేస్తున్న ఎంపీపీ


బి.కోడూరు : జెండా వందనం చేస్తున్న సర్పంచ్ రమణమ్మ, సచివాలయ సిబ్బంది


కలసపాడు : బాలుర హైస్కూల్‌లో పిరమిడ్ విన్యాసాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు


కాశినాయన : జాతీయ పతాకానికి వందనం చేస్తున్న తహసీల్దార్ వెంకటసుబ్బయ్య


అట్లూరు : జాతీయజెండాకు గౌరవ వందనం చేస్తున్న ఎస్‌ఐ రామకృష్ణ, సిబ్బంది


చాపాడు : చిన్నగురువళూరులో దేశ నాయకుల వేషధారణల్లో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు


ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రెస్‌క్లబ్ వద్ద జెండా వందనం


బద్వేలు అర్బన్ : మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది


ప్రొద్దుటూరు : ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో స్వాతంత్య్ర దినోత్సవంలో డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ హరినారాయణ


కలసపాడు: బాలికల ఉన్నత పాఠశాలలో స్థల దాత పులి చెన్నమ్మ, ఉపాధ్యాయురాలు కవితను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

క్లుప్తంగా

వధూవరులకు ఆశీర్వాదం


నూతన వధూవరులతో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

కాశినాయన : మండలంలోని వరికుంట్ల గ్రామంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన బుసిరెడ్డి తిరుపాల్‌రెడ్డి కుమారుడు రామ్మోహన్‌రెడ్డి, గోవిందరెడ్డి దగ్గర గన్‌మెన్‌గా పనిచేస్తున్న ముడమాల బాలిరెడ్డి కుమార్తె వసుంధర రెడ్డిల వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి, కలసపాడు జెడ్పీటీసీ గురివిరెడ్డి, స్థానిక నాయకులు సత్యనారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి పథకం ప్రారంభం

ప్రొద్దుటూరు : స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. తమ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల్లోని మరొక హామీని నెరవేర్చిందని ఆయన తెలిపారు. ప్రొద్దుటూరు డిపోలో స్త్రీ శక్తి పథకానికి సంబంధించి 78 పల్లెవెలుగు బస్సులతోపాటు మొత్తం 105 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీఎం మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టీడీపీ నాయకులు వీఎస్ ముక్తియార్, ఈవీ సుధాకర్‌రెడ్డి, నూరి, మాజీ జెడ్పీటీసీ మహేశ్వరరెడ్డి, కామిశెట్టి బాబు, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఘనంగా అష్టోత్తర శత కలశాభిషేకం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక పాత మార్కెట్‌లోని శ్రీ లలితాదేవి, రతనాల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం అష్టోత్తర శత కలశాభిషేకం, తిరుప్పావడ సేవలను ఘనంగా నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత రతనాల వేంకటేశ్వర స్వామికి, స్వామివారి చెల్లెలు లలితాదేవికి విశేష పూజా కార్యక్రమాలను జరిపారు. ఉదయం సంకల్పము, కలశాధివాసము, కలశారాధన, వేంకటేశ్వరస్వామికి, లలితాదేవిలకు 108 కలశాల పూజ, సుగంధ ద్రవ్యాలతో అష్టోత్తర శత కలశాభిషేకాన్ని తిరుపతికి చెందిన 10 మంది వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. గణపతి, నవగ్రహ, శాంతి హోమాలను చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది.

శ్రీదేవి, భూదేవికి సారె

పోరుమామిళ్ల : శ్రావణ శుక్రవారం బహుళ సప్తమి సందర్భంగా శుక్రవారం రాత్రి పట్టణానికి చెందిన శ్రీ దుర్గా వాణి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు పట్టణంలోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి ఉభయం తెచ్చారు. స్వామికి ఉభయం, శ్రీదేవి భూదేవికి వడిబియ్యం, చీర సారె సమర్పించారు. మహిళలతో ఆలయ అర్చకులు కిషోర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రసాదాలు అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చాపాడు : సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి వచ్చిన నిధులను కుటుంబ అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే తన కార్యాలయంలో మైదుకూరు నియోజకవర్గంలోని 12 మంది బాధిత కుటుంబాల వారికి రూ.25.50 లక్షల చెక్కులను అందజేశారు.

మహిళా ఓటింగ్ లేకుండానే ఎన్నికలా.. సిగ్గుచేటు

ఖాజీపేట : పులివేందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో మహిళలు ఓటింగ్‌లో పాల్గోనకుండానే ఎన్నికలు పూర్తి చేశారని ఇది ఎన్నికల కమిషనర్‌కు సిగ్గుచేటని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పీవీ రాఘవరెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డిలు అన్నారు. ఖాజీపేటలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివేందుల రూరల్ పరిధిలో మహిళా ఓటర్లు లేరా అని ప్రశ్నించారు. పోలింగ్ తీరును పూర్తిస్థాయిలో తీసిన వీడియో పుటేజీలను తెప్పించుకుని పరిశీలించాలని అందులో స్థానిక ఓటర్లు పాల్గొన్నారా లేక ఇతర ప్రాంతాల వారు పాల్గొన్నారా అన్నది తెలుస్తుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఎంపీ అవినాష్‌రెడ్డి పట్ల పోలీసులు చేసిన దురుసు ప్రవర్తన సరైందికాదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజక వర్గ వ్యవసాయ విభాగం అధ్యక్షుడు నాగిరెడ్డి, కూనవారిపల్లె సర్పంచ్ సుబ్బారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యం రామకృష్ణారెడ్డి, కొండారెడ్డి, రమణ మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ బీజాక్షర హోమం


శ్రీకృష్ణ బీజాక్షర హోమం నిర్వహిస్తున్న భక్తులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శివాలయం వీధిలోని శ్రీ కృష్ణాలయంలో శుక్రవారం శ్రీకృష్ణాలయ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వేణుగోపాలస్వామికి విశేష పూజా కార్యక్రమాలు వేదపండితులు చేశారు. స్వామివారి మూలవిరాట్‌కు 108 కలశాల పూజ, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. లోక కల్యాణార్థం గణపతి, నవగ్రహ, సుబ్రహ్మణ్యేశ్వర, శ్రీకృష్ణబీజాక్షర మూలమంత్ర హోమాలు, లక్ష్మీనారాయణ, లక్ష్మీకుబేర, సుదర్శన హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. సాయంత్రం కోలాటం, భజన రాత్రి 12 గంటలకు చిన్ని కృష్ణునికి ఊంజల్‌సేవ జరిగింది. శనివారం వేణుగోపాల స్వామికి విశేష పూజలను చేయనున్నారు. అలాగే ఉదయం నిర్వహించనున్న యాదవ సేవా సంఘం సమావేశంలో ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, బీసీవై పార్టీ వ్యవస్థాపకుడు బోడే రామచంద్ర యాదవ్, యాదవ ప్రముఖులు పాల్గొననున్నారు. సాయంత్రం శ్రీకృష్ణుని గ్రామోత్సవం జరుగనుంది. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని యాదవ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి బాలసుబ్బరాయుడు యాదవ్, కార్యదర్శి రాచగొల్ల వెంకటరమణ యాదవ్, కోశాధికారి రామబోయిన వెంకటయ్య యాదవ్ కోరారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు

పోరుమామిళ్ల : పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమిని వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు పి.నరసింహులు తెలిపారు. ఉదయం 6 గంటలకు స్వామి, అమ్మవారికి ప్రత్యేక పూజలు జరుగనున్నాయి. అనంతరం కల్యాణం జరుగుతుందన్నారు. మండలంలోని చల్లగిరిగెల శ్రీపట్టాభిరామస్వామి దేవస్థానంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది.

బద్వేలు అర్బన్ : స్థానిక నెల్లూరు రోడ్డులోని శ్రీకృష్ణ మందిరంలో శనివారం నుంచి మూడు రోజుల పాటు జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగా శనివారం పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, పవళింపు కార్యక్రమం, 17న సాయంత్రం శ్రీకృష్ణ వేషధారణలతో నృత్య కార్యక్రమం, 18న ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

దేశాభివృద్ధి కోసం పాటుపడాలి


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి కె.సత్యకుమారి

ప్రొద్దుటూరు క్రైం : ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ప్రొద్దుటూరు రెండవ అదనపు జిల్లా జడ్జి కె.సత్యకుమారి తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో శుక్రవారం జడ్జి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రతిభ, న్యాయవాదులు పాల్గొన్నారు. అలానే టీబీ రోడ్డు అర్బన్ సెంటర్‌లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ సభ్యుడు డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నల్లబల్లి హిమబిందు, బీజేపీ నాయకులు నరేష్, వంకధార నరేంద్రరావు, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సుబ్బారెడ్డి, ఈహెచ్‌ఈఓ శోభారాణి, హెల్త్ సెక్రటరీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా సాంబశివారెడ్డి

బ్రహ్మంగారిమఠం : బి.మఠంలోని సోమిరెడ్డిపల్లె సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షుడుగా సోమిరెడ్డిపల్లెకు చెందిన ఎల్లటూరి సాంబశివారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సహకార పరపతి సంఘం సీఈఓ రామిరెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

చదువుకున్న స్కూల్ రుణం తీర్చుకోవాలి


ఉత్తమ మార్కులు సాధించిన అమృతకు లక్ష చెక్కు అందిస్తున్న ప్రణీత్ నరేంద్ర

చాపాడు : చదువుకున్న ఉన్నత స్థాయిలో నిలిచిన ప్రతి ఒక్కరూ తాము తచువుకున్న స్కూల్ రుణం తీర్చుకోవాలని.. తనలాగే చదువుకుని గొప్పవారయ్యేందుకు విద్యార్థులను ప్రోత్సహించాలని హైదరాబాదుకు చెందిన ప్రణీత్ గ్రూపు చైర్మన్, కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామరాజు ప్రణీత్ నరేంద్ర పేర్కొన్నారు. చాపాడులోని గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుడి జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన ఈ ఏడాది పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన మొదటి స్థానం విద్యార్థి అమృతకు రూ.లక్ష, రెండో స్థానం విద్యార్థి ఇంద్రసేనుడికి రూ.30వేలు, మూడో స్థానం విద్యార్థిని జాహ్నవికి రూ.10వేలు చొప్పున చెక్కులను అందజేశారు. ఇదే క్రమంలో మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న 2500 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, వాటర్ బాటిళ్లను తమ ట్రస్ట్ తరపున అందజేశారు. చాపాడుకు చెందిన ఆదిత్య ఆయుర్వేదిక్ వైద్యులు గూడూరు రవికుమార్ మంచి మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు చొప్పున నగదు అందజేశారు. దాతన ప్రణీత్ నరేంద్రను హెచ్‌ఎం వెంకటలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ బత్తల ఆదిలక్ష్మి, సర్పంచ్ మహబూబ్ బీ ఉపాధ్యాయులతో కలసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూరు సుబ్బరాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మాజీ సైనికులకు సన్మానం

దువ్వూరు : స్థానిక సీవీవీ కల్యాణ మండపంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మాజీ సైనికులను వైఎస్సార్‌సీపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఘనంగా సన్మానించారు. మాజీ సైనికులు అంద్రోతు రామచంద్రుడు, జెర్రి హరికృష్ణ, జయకృష్ణ, కంబగిరి యాదవ్, కేఎం బాషాలను పూలమాల, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ చారికి బాషా, గుడిపాడు సర్పంచ్ మాబు షరీఫ్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వేమిరెడ్డి ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాజీ సైనికులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి